పన్నుల వసూళ్లపై దృష్టిపెట్టాలి

- మేయర్ నీతూకిరణ్
- ట్రేడ్ లైసెన్స్, నీటి పన్నులపై సమీక్ష


మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న మేయర్ నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: నగరంలో పన్నుల వసూళ్లపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని, మొండి బకాయిలను త్వరగా వసూలు చేయాలని మేయర్ నీతూకిరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం ట్రేడ్ లైసెన్స్, నీటి పన్నుపై ఆమె కమిషనర్ మంద మకరందుతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీకి రావలసిన బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలన్నారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ట్రేడ్ లైసెన్స్, యూజర్ చార్జెస్, నీటి పన్ను వసూలుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా అవసరాలను తీర్చటానికి మెరుగైన సదుపాయాలు కల్పించటానికి చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజలు నిర్ణీత గడువులోగా ట్రేడ్ లైసెన్స్, యూజర్ చార్జెస్, నీటి పన్నులను చెల్లించి మున్సిపల్ అధికారులకు సహకరించాలని కోరారు. అసిస్టెంట్ కమిషనర్ అనిల్ కుమార్, అకౌంట్ ఆఫీసర్ సుధాకర్, మున్సిపల్ ఇంజనీర్ మురళి మనోహర్, సెక్రెటరీ శ్రీపాద రామేశ్వరం, మేనేజర్ జనార్ధన్, సాజిద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జీవో 55ను రద్దు చేయాలి


మాట్లాడుతున్న ఏబీవీపీ నాయకులు

తెయూ(డిచ్‌పల్లి): వ్యవసాయ ఉద్యాన యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించేందుకు జారీ చేసిన జీవో నెంబర్ 55ను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి నాగరాజు డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ ఓల్డ్ బాయ్స్ హాస్టల్‌లో శనివారం ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా యూనివర్సిటీల భూములపై అక్రమాలు చేయడం పరిపాటిగా మార్చుకుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో యూనివర్సిటీలు పూర్తిగా నిర్వీర్యమైన విషయం తెలిసిందేనన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ ఉద్యాన యూనివర్సిటీ భూమిని హైకోర్టు నూతన భవనానికి కేటాయిస్తే విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయడమేనని విమర్శించారు. వర్సిటీలో సుమారు 6లక్షల చెట్లు ఉంటాయని, ఇక్కడ హైకోర్టు నిర్మిస్తే బయోడైవర్సిటీ పార్కులో ఉన్న జీవ వైవిధ్యము కోల్పోతామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకోలేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఏబీవీపీ నాయకులు అమృత్‌చారి, సింహాద్రి, సచిన్, మహర్షి, మహేష్, శివ, అక్షయ్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విద్యారంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం



నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగాన్ని విస్మరించిందని ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి మహేశ్ అన్నారు. ఈమేరకు శనివారం నగరంలోని గిరిరాజ్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అరకొర నిధులతో ఏరకంగా విద్యారంగం అభివృద్ధి జరుగుతుందో కేంద్ర ప్రభుత్వమే చెప్పాలని అన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలకు విచ్చలవిడిగా పర్మిషన్లు ఇస్తు ప్రభుత్వ యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్రలను విద్యార్థులు తిప్పికొట్టాలన్నారు. నాయకులు వేణు, దీపిక, సంతోష్, సందేశ్, అశ్విని, రమ్య, శ్రీహరి, రాజు, అలేఖ్య ఉన్నారు.

దంత వైద్యశిబిరం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఇందూర్, తెలంగాణ మల్టీస్పెషాలిటి డెంటల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు రాజశేఖర్ విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. క్లబ్ ప్రతినిధులు జిల్కర్ విజయానంద్, గంగాదాస్, అబ్బాయి లింబాద్రి, హెచ్ఎం సరిత, సుదర్శన్ పాల్గొన్నారు.

టీడీపీలో పలువురి చేరిక



ఖలీల్‌వాడి: నగరంలోని పలువురు మైనారిటీ నాయకులు శనివారం టీడీపీలో చేరారు. వారికి పార్టీ అర్బన్ ఇన్‌చార్జి వినోద్‌కుమార్ టీడీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు బొబ్బ నరసింహరావు, శ్రీనివాస్‌బాబు, ఫిరోజ్, పాసుల రాజు, అశోక్ అర్శపల్లి, హరీష్, సాయిలు, అహ్మద్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు చూపించాలి

మోపాల్: మండలంలోని కంజర గ్రామంలో గత ఎమ్మెల్యే ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్థలాలు చూపించాలని లబ్ధిదారులు కోరారు. ఈమేరకు వారు శనివారం తహసీల్దార్ ఖాజాకుదుబొద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ.. గత ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ 60 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారని తెలిపారు. కానీ వాటికి సంబంధించిన స్థలాలను ఇప్పటి వరకు చూపించలేదని పేర్కొన్నారు. వెంటనే ఇళ్ల స్థలాలు చూపించాలని కోరారు.

పౌరచట్టాలపై అవగాహన

ఖలీల్‌వాడి: నగరంలో శనివారం పోలీసు అధికారులకు పౌర చట్టాలపై అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ భూసారం రాజేష్‌గౌడ్, మహమ్మద్‌రహిమొద్దీన్ అవగాహన కల్పించారు. కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అధికారులు లక్ష్మీ నర్సయ్య, కిరణ్‌కుమార్, వసంత్ ఉన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్‌నాగారం: నగరంలో శనివారం జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'ఛలో ఢిల్లీ' పోస్టర్లను ఆవిష్కరించారు. సంఘం అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడుతూ.. బీసీల డిమాండ్ల సాధన కోసం 8న ఛలో ఢిల్లీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ఈమేరకు కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించామన్నారు. సత్యప్రకాశ్, రవిందర్, వినోద్‌కుమార్, శంకర్, స్వామి, చంద్రమోహన్ పాల్గొన్నారు

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

నిజామాబాద్‌నాగారం: బీజేపీ బలోపేతానికి పార్టీ బూత్‌స్థాయి కార్యకర్తలు కృషి చేయాలని కిషన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పెద్దోల గంగారెడ్డి అన్నారు. నగరంలో శనివారం కంఠేశ్వర్ మండల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ ముఖ్య ఉద్దేశం వివరించారు. మండల అధ్యక్షులు రోషన్ లాల్ బోర తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలి



నిజామాబాద్‌రూరల్: సారంగాపూర్ చక్కెర కర్మాగారంలో పనిచేస్తున్న కార్మికులకు 80 నెలల వేతనాలు చెల్లించాలని చక్కెర కర్మాగార కార్మికులు శనివారం రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును కలిసి విన్నవించారు. మంత్రి సానుకూలంగా స్పందిస్తూ వేతనాలతో పాటు చక్కెర కర్మాగారాన్ని ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని కార్మికులు తెలిపారు. కార్మికుల జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ రావు తదితరులున్నారు.

సమాజానికి మేలుకొలుపు 'జనవిజ్ఞాన వేదిక'



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావ్

నిజామాబాద్‌అర్బన్: జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న కార్యక్రమాలు అద్భుతంగా ఉన్నాయని వాటి వల్ల సమాజానికి మేలుకొలుపు జరుగుతుందని జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావ్ అన్నారు. నగరంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెక్‌ముఖి పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. మూఢనమ్మకాలకి వ్యతిరేకంగా జన జీవితంలో సైన్స్ ప్రాధాన్యతను తెలియజేస్తూ జనవిజ్ఞాన వేదిక ఎన్నో కార్యక్రమాల్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ చూపి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈనెల 9, 10, 11వ తేదీల్లో జనగాంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు. కన్వీనర్ రాజేశ్వర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాసమాచారం

• రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

నిజామాబాద్‌నాగారం: రాష్ట్రస్థాయి రగ్బీ టోర్నీకి శనివారం జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా క్రీడాకారులను ఎంపిక చేసి, పంపించారు. జిల్లా అధ్యక్షుడు రెంజార్ల నరేష్, అబ్బయ, రాజ్ గణేష్, క్రీడాకారులు ఉన్నారు.

• 6, 7న అథ్లెటిక్స్‌లో ఎంపికలు

నిజామాబాద్‌నాగారం: నాగారంలోని రాజారాం స్టేడియంలో ఈ నెల 6, 7 తేదిల్లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ 8, 10, 12, 14 బాలబాలికలకు జిల్లాస్థాయిలో ఎంపికలు నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శిలు నరాల రత్నాకర్, రాజాగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగలవారు ఈ నెల 5లోపు రూ.100 ఫీజు చెల్లించి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఎంపికైన క్రీడాకారులు 10న కొత్తగూడెంలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొంటానున్నారు.

• సెమీఫైనల్‌కు చేరిన జిల్లా జట్టు

నిజామాబాద్‌నాగారం: మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో నిజామాబాద్ జిల్లా జట్టు సెమీఫైనల్‌కు చేరినట్లు జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మర్కంటి గంగా మోహన్ శనివారం తెలిపారు. కోచ్ మేనేజర్లుగా నరేష్, సెంథిల్, సుజాత వ్యవహరిస్తున్నారు.

సంక్షిప్తం

కార్మికులకు రగ్గుల పంపిణీ

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ రూరల్: రూరల్ మండలంలోని గూపన్‌పల్లి గ్రామంలో శనివారం సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు రగ్గులను పంపిణీ చేశారు. అలాగే అంగన్‌వాడీ టీచర్లకు పంపిణీ చేశారు. ఫోరం ప్రతినిధులు రాంచందర్‌రెడ్డి, భూమన్న, రాజారెడ్డి, శ్రీనివాస్, విజయ్‌కుమార్, రవీంద్రనాథ్, శ్రీరాములు, చంద్రశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ విద్యార్థులకు నగదు..

ధర్పల్లి: మండలంలోని దుబ్బాక, చల్లగర్గ, మైలారం గ్రామాల్లోగల ప్రతిభావంతులైన విద్యార్థులకు శనివారం ఉల్లాస్ స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతినిధి అశ్విన్ రూ.వెయ్యి చొప్పు నగదును పంపిణీ చేశారు. హెచ్ఎంలు శశికళ, నర్సిరెడ్డి, రమేష్ ఉపాధ్యాయులు సత్యనారాయణ, మల్లికార్జున్, రాజు, మహేందర్, శ్రీనివాస్, స్వరూప ఉన్నారు.

స్నేహ సొసైటీలో అన్నదానం

నిజామాబాద్ సిటీ: నగరంలోని మారుతినగర్ స్నేహ సొసైటీలో శనివారం లయన్స్ సహారా ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. లయన్స్ సభ్యుడు రామారావు తన కుమారుడి మొదటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. సభ్యులు ఉదయ సూర్య భగవాన్ చేకూరి, నర్సింహరావు, సొసైటీ కార్యదర్శి సిద్ధయ్య, లయన్ మెంబర్‌షిప్ చైర్మన్ ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత

జక్రాన్‌పల్లి: మండలంలోని కలిగోట్ గ్రామానికి చెందిన బాదస్‌కంటి లింబాద్రి తన సెల్‌ఫోన్‌ను గతేడాది పోగొట్టుకున్నాడు. ఈ ఘటనపై గతంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా.. శనివారం ఎస్సై తిరుపతి సెల్‌ఫోన్‌ను రికవరి చేసి, బాధితుడికి అందజేశారు.

పాఠశాలకు బెంచీల వితరణ

సిరికొండ: మండలంలోని వివిధ గ్రామాల్లోగల ప్రభుత్వ పాఠశాలలకు శనివారం పందిమడుగు గ్రామానికి చెందిన జీఎస్టీ సెంట్రల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ జరుపుల గోవింద్ ద్యూయల్ డెస్కు బెంచీలను వితరణ చేశారు. జెడ్పీటీసీ మాన్‌సింగ్, ఎంఈవో శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ రాములు, మహేంధర్, రూప్‌సింగ్, భాస్కర్, తిరుపతి, రవి, వసంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేకాధికారికి సన్మానం

సిరికొండ: సిరికొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జీపీ ప్రత్యేకాధికారి, ఉప తహసీల్దార్ ప్రవీణ్‌ను శనివారం కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు మహష్‌రెడ్డి, దిగంబర్, ఆసిఫ్, శోభన్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కోటగల్లికి చెందిన రాజు ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. దీంతో అతడి చిన్నానాటి మిత్రులు, కోటగల్లి పద్మశాలి స్కూల్ పూర్వ విద్యార్థులు బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూతను అందించారు. ఎల్‌బీసీలో రూ.50 ఫిక్స్ డిపాజిట్ చేయించి, బాండ్‌ను అందజేశారు. ఎం ధర్మపురి, రంజిత్, భాస్కర్, పీ శ్రీనివాస్, దాసు తదితరులు ఉన్నారు.

చెక్కుల అందజేత

నిజామాబాద్‌రూరల్: రూరల్, మోపాల్ మండలాల పరిధిలో వన్య మృగాల వల్ల పశువులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు శనివారం జిల్లా సౌత్ ఫారెస్ట్ రేంజ్ అధికారి రవిమోహన్‌భట్ నష్ట పరిహార చెక్కులను అందజేశారు. అధికారి సాయికృష్ణ, సాయికుమార్, ప్రవీన్ ఉన్నారు.

'ఉపాధి' పనుల పరిశీలన

ధర్పల్లి: మండలంలోని ప్రాజెక్టు రామడుగులో కొనసాగుతున్న ఉపాధిహామీ పనులను ఎంపీడీవో లక్ష్మణ్ పరిశీలించారు. సిబ్బంది అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అవసరం మేర కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు.

రమణాచారి జన్మదిన వేడుకలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని గీతాభవన్‌లో శనివారం ఆదిభట్ల హరికథ కళావేదిక ఆధ్వర్యంలో ఐఏఎస్ అధికారి, టీటీడీ మాజీ చైర్మన్ డాక్టర్ కేవీ రమణాచారి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు వెలుగు వ్యవస్థాపకుడు చంద్రశేఖర్‌ను సన్మానించారు. హరికథల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకువస్తున్న హరికథ గాత్రకుడు చిరంజీవాచార్యులు అభినందీయుడని వక్తలు అన్నారు. వైద్యుడు ఆకుల విశాల్, మూడ నాగభూషణంగుప్తా, నరసింహచార్యులు, వీఎస్ఆర్ మూర్తి, వీపీ చందన్‌రావు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ కోసం దరఖాస్తు



డిచ్‌పల్లి: యువజన కాంగ్రెస్ నాయకుడు కాటిపల్లి వికాస్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిజామాబాద్ ఎంపీ కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. డిచ్‌పల్లి మండలం ముల్లంగి(ఐ) గ్రామానికి చెందిన వికాస్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ కాటిపల్లి నగేశ్‌రెడ్డి కుమారుడు. అనంతరం వికాస్‌రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా నిజామాబాద్ ఎంపీ స్థానాన్ని గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



నిజామాబాద్‌అర్బన్: కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని, వర్గీకరణ జరిగితేనే దోపిడీ అనే అధర్మం మీద ధర్మం గెలిచినట్లు అవుతుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్ మాదిగ అన్నారు. నగరంలో శనివారం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం గ్రామ, మండల స్థాయిలో నూతన కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. కనక ప్రమోదు తదితరులున్నారు.

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

డిచ్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న తలపెట్టిన దేశవ్యాప్త కార్మికుల సమ్మె- గ్రామీణ భారత్‌బంద్‌ను విజయవంతం చేయాలని జీపీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ ఖాజామెయినుద్దీన్, జేపీ గంగాధర్ పిలుపునిచ్చారు. డిచ్‌పల్లిలో శనివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాయకులు సుధాకర్, శాంసన్,లక్ష్మణ్, మోహన్ ఉన్నారు.

అంగన్‌వాడీల ఆధ్వర్యంలో..

ఖలీల్‌వాడి: ఈనెల 16న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు పాల్గొనాలని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు రమేష్ బాబు పిలుపునిచ్చారు. నగరంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ నాయకులు దేవగంగు, స్వర్ణ, చంద్రకళ, మంగాదేవి, సూర్యకళ, విజయ, లావణ్య, జ్యోతి, వాణి పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్: ఈనెల 16 జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు. ఈమేరకు శనివారం ఆమె యూనియన్ ఆధ్వర్యంలో డీఈవో దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. సంఘ ప్రతినిధులు చామంతి లక్ష్మి, కొండ గంగాధర్ పాల్గొన్నారు.

రేపు 'రూరల్' బీఆర్ఎస్ సమావేశం

డిచ్‌పల్లి/ఇందల్వాయి/సిరికొండ: డిచ్‌పల్లి మండల కేంద్రంలోని జీ కన్వెన్షన్‌లో సోమవారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈమేరకు శనివారం డిచ్‌పల్లి, ఇందల్వాయి, సిరికొండ మండలాల్లో పార్టీ నేతలు వేర్వేరు సమావేశాలు నిర్వహించి మాట్లాడారు. సమావేశానికి పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, విశిష్ట అతిథిగా ఎమ్మెల్సీ కవిత, ఆర్టీసీ మాజీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీ గంగాధర్‌గౌడ్ హాజరవుతారని తెలిపారు. రూరల్ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు

నిజామాబాద్‌నాగారం: నగరంలో శనివారం బీజేపీ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి మాట్లాడుతూ.. మాజీ ఉప ప్రధాని ఎల్‌కె అద్వానీకి భారతరత్న అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. పల్లె గంగారెడ్డి, వెంకట రమణి, బాల్‌రెడ్డి, న్యాలంరాజు, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఘనంగా పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవం



ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలో శనివారం ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయ వార్షకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో ముదిరాజ్ జెండాని ఆవిష్కరించారు. భక్తులకు అన్నదానం, భజన కార్యక్రమాలు నిర్వహించారు. ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇమ్మడి గోపి, మాజీ సర్పంచ్ విజయలక్ష్మారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు మిద్దె నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారును కలిసిన ఎమ్మెల్యే




డిచ్‌పల్లి/నిజామాబాద్‌నాగారం: హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు కలిశారు. అనంతరం షబ్బీర్ అలీని సన్మానించారు. నాయకులు అమృతాపూర్ గంగాధర్, గడీల రాములు ఉన్నారు. అలాగే ఉమ్మడి జిల్లాల టీఎన్జీవో కోఆర్డినేటర్, ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షులు అలుక కిషన్, షబ్బీర్ అలీని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘ నాయకులు నేతికుంట శేఖర్, చిట్టి నారాయణరెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిలు, నాగరాజు, మచ్చుకూరి సతీష్, సలహాదారులు ఆకుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మేధావులు, యువత రాజకీయాల్లోకి రావాలి

- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ


ఎమ్మెల్యే ధన్‌పాల్‌ను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్‌నాగారం: ఆర్యవైశ్యులు సమాజంలో తమవంతు సేవ చేస్తూ ఆదర్శంగా ఉంటారని, కానీ రాజకీయంగా వెనకపడుతున్నారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆర్యవైశ్యుల్లోని మేధావులు, యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర పండరిపూర్ ఎస్ కన్వెన్షన్‌లో శనివారం 3వ ఆర్యవైశ్య మహాసభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర అటవీ-సాంస్కృతిక శాఖ మంత్రి సుధీర్ బౌ ముంగంటివార్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని, జ్యోతిప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలు నిస్వార్థంగా సేవ చేసే నాయకులు కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. తన గెలుపునకు కారణం నిరంతరంగా ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలేనన్నారు. ఆర్యవైశ్య అభివృద్ధి కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి సహాయ -సహకారం తీసుకుంటానన్నారు. వైశ్యులు మహనీయులను ఆదర్శంగా తీసుకొని చరిత్రలో నిలిచిపోయేవిధంగా ఉండాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సమీర్ భావుకునావర్, ఆంధ్రప్రదేశ్ పర్యావరణ నిర్వహణ బోర్డు చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్‌జీ, బచ్చు విలాస్ గుప్తాజీ, మహారాష్ట్ర ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షుడు, నిజామాబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు నాగోళ్ల లక్ష్మినారాయణ తదితరులున్నారు.

ప్రధానిది నియంతృత్వ పాలన



సిరికొండ: దేశంలో ప్రధాని మోదీ నియంతృత్వ పాలన సాగిస్తున్నాడని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ ఆరోపించారు. మండలంలోని రావుట్ల గ్రామంలో శనివారం పార్టీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..మూడు పార్టీలు విప్లవోద్యమమే ఏకైక ఎజెండాగా ఏకమవుతున్నాయని తెలిపారు. ఇందులో భాగంగా వచ్చే నెలలో ఖమ్మంలో భారీ విలీన బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాయకులు రామకృష్ణ, బాబన్న, దేవరాం, రమేష్, దామోదర్, రాజేశ్వర్, రమ, పుష్ప, భూమేష్, రమేష్, బాలకిషన్, మానస, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో నర్స్ పోస్టుల భర్తీ

నిజామాబాద్‌నాగారం: నగరంలోని జీజీహెచ్(ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి)లో నర్సింగ్ ఆఫీసర్ పోస్టులు ఖాళీలు భర్తీ కానున్నాయి. 197 పోస్టులు ఉండగా శనివారం వైద్యశాఖ కౌన్సెలింగ్‌లో 189 పోస్టులు భర్తీ కాగా, మిగిలిన 8 పోస్టులు ఆదివారం భర్తీ కానున్నాయి.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	64,450	వెండి (కిలో)	75,500
22 క్యారెట్స్	59,430	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	24	50	గాజరుగడ్డ	45	60
బెండకాయ	60	80	పచ్చిమిర్చి	40	70
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	45	60	ఆలుగడ్డ	15	30
బీర్నీసుకాయ	30	60	గోబిగడ్డ	20	40
కాకరకాయ	60	80	గోబిపువ్వు	20	40
వంకాయ	25	50	బీట్‌రూట్	25	50
పాలకూర	10	20	కరివేపాకు	60	80
మెంతికూర	20	40	చామగడ్డ	50	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	30	50
పుదీనా	40	60	చిక్కుడుకాయ	30	60
క్యాప్సికం	50	80			

- సుభాష్‌నగర్

సమాచారం

• నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతుల కారణంగా నగరంలో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రపతి రోడ్డు, ఢిల్లీ వాలా స్వీట్ హోమ్, గాంధీచౌక్, నెహ్రూ పార్క్, వీక్లీ మార్కెట్, కసాబ్‌గల్లీ, హతైగల్లి, ఖలీల్‌వాడి ప్రాంతాలలో నేడు ఉదయం 9.00గం. నుంచి మధ్యాహ్నం 12.00 గం. వరకు విద్యుత్ సరఫరకు అంతరాయం ఉంటుందన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 10.30, 1.30, 4.30, 7.30, 10.30
స్క్రీన్-2	ధీర (తెలుగు) 10.45, 7.20, గేమ్ ఆన్ (తెలుగు) 1.25, హ్యాపి ఎండింగ్ (తెలుగు) 4.30, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) 10.20
స్క్రీన్-3	హనుమాన్ (తెలుగు) - 1.30, 4.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు) - 12.20, 6.50, ఫైటర్ (హిందీ) -3డీ- 3.15, 9.45
స్క్రీన్-2	హనుమాన్(హిందీ) -3.20, 6.40, 10.00, ఫైటర్ (హిందీ) -3డీ- 11.15
స్క్రీన్-3	అర్గిలీ (ఇంగ్లిష్) - 11.00, 7.45, గేమ్ ఆన్ (తెలుగు) 2.05, అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు)-10.40
స్క్రీన్-4	కిస్మత్ (తెలుగు) 10.10, 7.15, బూట్‌కట్ బాలరాజు (తెలుగు) - 1.00 హ్యాపి ఎండింగ్ (తెలుగు) - 4.05, ధీర (తెలుగు) - 10.05
దేవి	హనుమాన్ (తెలుగు)
నటరాజ్	కిస్మత్ (తెలుగు)
లలితామహల్	గుంటూరు కారం (తెలుగు)
విజయ్	అంబాజీపేట మ్యారేజి బ్యాండు (తెలుగు)